R-12

# DISTRICT COMMON EXAMINATION BOARD

## SUMMATIVE ASSESSMENT - I - 2015-16

## SOCIAL STUDIES

(Telugu Medium)

Class : VII ] (Max. Marks : 100) [ Time : 2½ Hrs.

| విద్యా ప్రమాణం | I | II | III | IV | V | VI | మొత్తం మార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| | విషయావగాహన | ప్రశ్నించడం పరికల్పనలు చేయడం | ప్రయోగాలు క్షేత్ర పరిశీలనలు | సమాచార నైపుణ్యాలు ప్రాజెక్టు పనులు | పటము గీయడం నమూనాలు తయారుచేయడం ద్వారా భావప్రసారం | ప్రశంస, విలువలు జీవవైవిధ్యం నిజజీవిత వినియోగం | |
| ప్రశ్నల సంఖ్య | 1 - 20 | 21, 22 | 23, 24 | 25, 26 | 27, 28 | 29-31 | 31 |
| కేటాయించిన మార్కులు | 40 | 10 | 10 | 15 | 10 | 15 | 100 |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

విద్యార్థి పేరు : .................................................... క్రమ సంఖ్య : ...............................

**I. <u>విషయావగాహన</u> : (40 మార్కులు)**

అ) ఈ క్రింది వానిలో ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు రాయండి. 2 × 10 = 20

1. ప్రజలకు పటాలు (మ్యాపులు) ఏ విధంగా ఉపయోగపడతాయి?
2. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు ప్రజలను ఏవిధంగా సంసిద్ధపరచాలి?
3. మీ ప్రాంతంలో భూగర్భజలాలను తిరిగి నింపటానికి గల మార్గాలను గురించి ఆలోచించండి?
4. తమిళ ప్రాంతంలో ఎలాంటి నీటిపారుదల పనులను అభివృద్ధి చేశారు.

ఆ) ఈ క్రింది వానిలో ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు రాయండి. 2 × 5 = 10

5. చోళుల దేవాలయాలతో అనుబంధమైన కార్యక్రమాలేమిటి?
6. కాకతీయులు సామంతులను నియంత్రించడానికి లేదా అదుపులో ఉంచడానికి ఎలాంటి విధానాలు అవలంభించారు?
7. సముద్ర చలనాలు ఎన్ని రకాలు? వీటిలో ఏ చలనం మత్స్యకారులకు ఉపయోగకరం?
8. ఓడరేవులను లోతైన సముద్రపు భాగంలో, అఖాతాలలో ఎందుకు నిర్మిస్తారు?

[ Turn Over

Prakasam

Generated by CamScanner from intsig.com

ఇ) క్రింది ప్రశ్నలన్నింటికీ జవాబులివ్వండి. 5 × 1 = 5

9. మత్స్యకారుల 'టూల్‌కిట్'లో ఏమేమి ఉంటాయి?
10. M.S.L. ను విస్తరించండి?
11. 'కాంటూర్‌లైన్' అనగానేమి?
12. కాకతీయుల వంశంలో ముఖ్యమైన ఇద్దరు రాజులపేర్లు రాయండి?
13. ప్రస్తుత మన రాష్ట్రపతి ఎవరు?

ఈ) క్రింది వానిలో సరైన జవాబును బ్రాకెట్లలో సూచించండి. 10×½ = 5

14. మ్యాపు నందు 'బ్లూ' రంగును దేనిని సూచించడానికి వాడతారు. _____ ( బి )
(ఎ) పర్వతాలు (బి) మహాసముద్రాలు
(సి) మైదానాలు (డి) ఎడారులు

15. చోళుల పరిపాలన కాలంలో ముఖ్యమైనది ఏది _____ ( ఎ )
(ఎ) కావేరి (బి) కృష్ణానది (సి) గోదావరి (డి) పెన్నానది

16. అతి లోతైన మహాసముద్రము ఏది. _____ ( డి )
(ఎ) అట్లాంటిక్ (బి) హిందూ మహాసముద్రము
(సి) ఆర్కిటిక్ (డి) పసిఫిక్

17. భావనపాడు గ్రామంలో జరుపుకునే పండుగలలో ముఖ్యమైనది. ( సి )
(ఎ) దసరా (బి) దీపావళి
(సి) గౌరీ పూర్ణిమ (డి) రంజాన్

18. కృష్ణానది యొక్క ముఖ్యమైన ఉపనది _____ ( డి )
(ఎ) మంజీరా (బి) మూసి (సి) దిండి (డి) తుంగభద్ర

19. కృష్ణానది మరియు గోదావరి నదులు ఎక్కడ నుండి పుట్టాయి _____ ( బి )
(ఎ) తూర్పు కనుమలు (బి) పశ్చిమ కనుమలు
(సి) దక్కన్ పీఠభూమి (డి) పైవేవికాదు

20. యూరప్ ఖండంలో అతి విశాలమైన (పెద్ద) దేశము _____ ( సి )
(ఎ) ఆస్ట్రియా (బి) ఇంగ్లాండ్
(సి) రష్యా (డి) వాటికన్ సిటీ

21. రాష్ట్రకూట వంశ స్థాపకుడు ఎవరు _____ ( బి )
(ఎ) అమోఘవర్షుడు (బి) దంతిదుర్గుడు
(సి) కృష్ణ (డి) ధ్రువ

[ Contd. 3rd

22. ప్రారంభంలో రాష్ట్రకూటులు ఎవరి వద్ద సామంతులుగా ఉన్నారు. ( ఎ )

(ఎ) చాళుక్యులు (బి) చౌహానులు

(సి) చోళులు (డి) సుల్తానులు

23. వెయ్యి స్తంభాల గుడి ఎక్కడ ఉంది ________ ( సి )

(ఎ) హైదరాబాదు (బి) విజయవాడ

(సి) హనుమకొండ (డి) పరకాల

## II. ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం. (10 మార్కులు)

**24. క్రింది పేరా చదివి, మీ సొంతమాటల్లో వ్యాఖ్యానించండి.**

(ఎ) "నదులలోని నీటిలాగ భూగర్భజలాలు కూడా ప్రజలందరి ఉమ్మడి ఆస్తి. అంతే తప్ప అది ఆభూమిపై హక్కుగల కొద్దిమంది ఆస్తికాదు. కాని ఇప్పుడు భూగర్భజలాలను భూమిపై హక్కుగల కొద్దిమందే ఉపయోగించుకుంటున్నారు".

ప్ర:- "భూగర్భజలాలు ప్రజలందరి ఉమ్మడి ఆస్తి" అనే వాక్యంతో మీరు అంగీకరిస్తారా? సొంతమాటల్లో వివరించండి?

(లేదా)

(బి) "సముద్రజలం ఎల్లప్పుడూ ఉప్పగా ఉంటుంది. దీనిలో అనేక ఖనిజలవణాలు ఉంటాయి. వర్షాలు కురవడానికి సముద్రాలే ముఖ్య వనరులు. సముద్రాలు మత్స్యసంపదకు, సముద్ర సంబంధమయిన ఇతర ఆహార పదార్థాలకు నిలయాలు. లవణాలకు సముద్రాలు ముఖ్య వనరులు. అంతర్జాతీయ వాణిజ్యానికి సముద్రాలే సహజ మార్గాలు".

ప్ర:- మహాసముద్రాలు మానవునకు ఎలా ఉపయోగపడుతున్నాయి?

## III. సమాచార నైపుణ్యాలు (15 మార్కులు)

25. మీ గ్రామ / పట్టణ సమీపంలోని వివిధ జలభాగాల వివరాలను కింది పట్టికలో సేకరించి వాటి లాభాలను విశ్లేషించండి ? 5

| క్రమసంఖ్య | జలభాగం పేరు | ఉపయోగాలు | పరిమితులు |
|---|---|---|---|
| | | | |

[ Turn Over

26. క్రింద ఇవ్వబడిన సమాచారం ఆధారంగా ప్రశ్నలకు జవాబులివ్వండి? 5 × 2 = 10

**కాకతీయ వంశపు ముఖ్యమైన రాజులు**

| క్రమసంఖ్య | పరిపాలకుని పేరు | పరిపాలనా కాలం |
|---|---|---|
| 1. | ప్రోలరాజు - II | 1116 - 1157 A.D |
| 2. | రుద్రదేవుడు | 1158 - 1195 A.D |
| 3. | గణపతి దేవుడు | 1199 - 1262 A.D |
| 4. | రుద్రమదేవి | 1262 - 1289 A.D |
| 5. | ప్రతాప రుద్రుడు | 1289 - 1323 A.D |

1. చిట్టచివరి ముఖ్యమైన రాజు ఎవరు?
2. పై వారిలో ఉన్న ఏకైక రాణి ఎవరు?
3. రుద్రదేవుడు పరిపాలనా కాలం ఏది?
4. మొదటి ముఖ్యమైన రాజు ఎవరు?
5. గణపతి దేవుడు పరిపాలనా కాలం ఏది?

**IV. సమకాలీన సామాజిక అంశాలపై ప్రతిస్పందన - ప్రశ్నించడం. (10 మార్కులు)**

27. (a) రాష్ట్ర కూటులు ఎలా శక్తివంతులయ్యారు?

(లేదా)

(b) పల్లెర్ల గ్రామంలోని కొన్ని బావుల యజమానులు ఎక్కువ శక్తి మంతమైన మోటార్ల నుపయోగించి నీటిని తోడటం ప్రారంభించారు. దీనివల్ల ఇతర బావులు ఎండిపోతున్నాయని వాటి యజమానులు గుర్తించారు? ఈ సమస్యకు గల పరిష్కారం గురించి చర్చించండి?

**V. పటనైపుణ్యాలు. (15 మార్కులు)**

ఎ) పటాన్ని గీయడం.

28. ఆంధ్రప్రదేశ్ అవుట్‌లైన్ మ్యాపును గీయండి. అలాగే నీకు తెలిసిన 5 జిల్లాల పేర్లు వాటి ముఖ్య కేంద్రాల పేర్లును ఒక పట్టిక రూపంలో రాయండి. 10

బి) పటాన్ని గుర్తించడం.

29. భారతదేశ పటంలో క్రింది వాటిని గుర్తించండి. 5

ఎ) ముంబాయి బి) చెన్నై సి) ఢిల్లీ డి) కోల్‌కత్తా ఇ) బంగాళాఖాతం

**VI. ప్రశంస మరియు సున్నితత్వం. (10 మార్కులు)**

30. (ఎ) మత్స్యకారులు డబ్బుకోసం మధ్యవర్తుల పైన ఆధారపడకుండా ఉండాలంటే మీరే పరిష్కార మార్గాలు సూచిస్తారు ?

(లేదా)

(బి) 'స్త్రీలు కూడా పరిపాలనా సంబంధమైన వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించగలరు' - దీనిని నీవెలా సమర్థిస్తావు ?

Prakasam

Generated by CamScanner from intsig.com